AP 4PG 8- 5- 2026 FRIDAY qxp_Layout 1 08-05-2026 08:17 AM Page 2



## అగాపే వృద్ధాశ్రమంలో అన్నదానము



యాడికి, మే 7 (అనంత ప్రభ)

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఎస్వీ రవీంద్రనాథ్ రెడ్డి వివాహ వార్షికోత్సవం సందర్భంగా గురువారం యాడికి మండల కేంద్రములోని రాఘవేంద్ర కాలనీలో వున్న అగాపే వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఆయన అభిమానులు దామినేని నరసింహా చౌదరి, కోడూరు నీలకంఠారెడ్డి, తెల్లాకుల వెంకటేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఆశ్రమంలో నివసిస్తున్న నిరాశ్రయులు, వృద్ధులకు భోజనాలు వడ్డించి సేవాభావాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆశ్రమ ఫౌండర్ బత్తల ప్రసాద్ మాట్లాడుతూ ఎస్వీ రవీంద్రనాథ్ రెడ్డి దంపతులు ఇలాంటి వివాహ వార్షికోత్సవాలను మరెన్నో జరుపుకోవాలని, సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆశీర్వదించారు. ఆశ్రమంలోని వృద్ధులు కూడా వారి కుటుంబానికి శుభాకాంక్షలు తెలిపారు.

## ఎమ్మార్పీఎస్ వినతితో కెనరా బ్యాంకు ఏటీఎం మరమ్మతు



యాడికి, మే 7 (అనంత ప్రభ )

యాడికి మండల కేంద్రంలోని కెనరా బ్యాంకు ఏటీఎం చాలా రోజులుగా పనిచేయక ప్రజలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఎమ్మార్పీఎస్ నాయకులు స్పందించారు. ఇటీవల బ్యాంకు మేనేజ-ర్‌కు ఏటీఎంను వెంటనే మరమ్మతు చేయించాలని వినతిపత్రం అందజేశారు. ఎమ్మార్పీఎస్ నాయకుల వినతికి స్పందించిన బ్యాంకు మేనేజర్ అతికొద్ది కాలంలోనే ఏటీఎం మరమ్మతు పనులు చేపించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా తమ వినతిని పరిగణలోకి తీసుకుని సమస్యను పరిష్కరించిన బ్యాంకు మేనేజర్‌కు ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాతకుట్ల బాలు మాదిగ, మండల అధికార ప్రతినిధి చిటికెల చిరంజీవి మాదిగ, సురేంద్ర, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు

## లీలావతి వృద్ధాశ్రమంలో అన్నదానం



యాడికి, మే 7 (అనంత ప్రభ)

యాడికి మండలం రాయలచెరువు గ్రామంలోని వృద్ధాశ్రమంలో అంబటి గోవిందరెడ్డి వర్ధంతి, అంబటి ఆర్తిరెడ్డి జన్మదినం సందర్భంగా వారి కుటుంబ సభ్యులు అంబటి నాగేశ్వరరెడ్డి, అంబటి లాస్య ఆధ్వర్యంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారని ఆశ్రమ నిర్వాహకురాలు పరిమి కృష్ణవేణి తెలిపారు. ఈ సందర్భంగా ఆశ్రమంలోని వృద్ధులకు భోజనాలు ఏర్పాటు చేసి సేవా కార్యక్రమం చేపట్టిన అంబటి కుటుంబ సభ్యులకు పరిమి కృష్ణవేణి మరియు ఆశ్రమ వృద్ధులు కృతజ్ఞతలు తెలిపారు.

## పి ఆర్ వన్ యాప్‌లో స్వచ్ఛ రథం వివరాల నమోదు తప్పనిసరి



యాడికి, మే 7 (అనంత ప్రభ)

ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు యాడికి మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీల్లో స్వచ్ఛ రథం కార్యకలాపాలకు సంబంధించిన వివరాలను పి ఆర్ వన్ యాప్‌లో రియల్ టైమ్‌లో నమోదు చేయాలని యాడికి ఎంపీడీవో వీరరాజు సూచించారు. గ్రామాలు, పాఠశాలలు, కళాశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, ఫంక్షన్ హాళ్లలో చెత్త సేకరణ కోసం ప్రత్యేక షెడ్యూల్ అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రతి బుధవారం ఉన్నత పాఠశాలలు, ప్రతి గురువారం కళాశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, ఫంక్షన్ హాళ్లలో స్వచ్ఛ రథం ద్వారా చెత్త సేకరణ చేపట్టనున్నట్లు చెప్పారు. మండలంలోని గ్రామ పంచాయతీలకు వారాల వారీగా స్వచ్ఛ రథం షెడ్యూల్ ఖరారు చేసినట్లు పేర్కొన్నారు ప్రభుత్వ సెలవు దినాల్లో స్వచ్ఛ రథం సేవలు అందుబాటులో ఉండవని వీరరాజు స్పష్టం చేశారు

## నేడు కమ్మూరు గ్రామ రెవెన్యూ నందు రీ సర్వే కార్యక్రమం



కూడేరు, మే 7 (అనంత ప్రభ)

కమ్మూరు రెవెన్యూ గ్రామం నందు 8-5-2026 తేదీ శుక్రవారం 421,422,424,381 ఈ సర్వే నంబర్లకు సర్వే టీం హాజరు అయి సర్వే చేయుదురు. కావున ఈ సర్వే నంబర్లకు సంబంధించిన రైతులు వారి పొలాల వద్దకు వచ్చి హద్దులు చూపించవలసినదిగా కోరడమైనది. రైతులు అందరు పొలం వద్దకు వచ్చినప్పుడు

గ్రామ సర్వే టీమ్ కు కచ్చితంగా ఈ క్రింది డాక్యుమెంట్స్ అంద చేయాలి 1) పట్టాదారు పాసుపుస్తకాలు నకలూ

2) అసైన్మెంట్ ఙ. పట్టా నకలు 3) భూమికి సంభందించి ఏవైనా రిజిస్టర్ డాక్యుమెంట్స్ నకులు 4) 2 (ఫోటోలు) 5) మీ ఆధార్ కార్డు జిరాక్స్

6) మీ ఫోన్ నెంబర్

8) ఒకవేళ మీ భూమి చుక్కలు భూమీ ఐ ఉండి గతంలో ఎన్ ఓ సి వచ్చి ఉంటే వాటి నకలు, ఎన్ఓసి రాకుంటే ఆర్ హెచ్ కాపీ ఈసీ (1956 నుండీ 2025) రిజిస్టర్ డాక్యుమెంట్స్ నకలు కచ్చితంగా ఇవ్వాలి.

9) ఒకవేళ పట్టాదారు మరణించిన, వారి యొక్క మరణ ధృవీకరణ సర్టిఫికెట్, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ ఇవ్వవలెను

## రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాలకు దరఖాస్తులు ప్రారంభం



యాడికి, మే 7 (అనంత ప్రభ)

యాడికి మండల రైతులకు ప్రభుత్వం వ్యవసాయ యాంత్రీకరణ పథకం ద్వారా రాయితీపై ట్రాక్టర్, మినీ ట్రాక్టర్ మరియు వివిధ వ్యవసాయ యంత్ర పరికరాలను అందించేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి మహబూబ్ బాషా తెలిపారు. ఎస్సీ,ఎస్టీ,సన్నకారు రైతులు, మహిళలకు యంత్రాల యూనిట్ ధరపై 50 శాతం వరకు, ఓసీ, బీసీ ఇతర రైతులకు 40 శాతం వరకు సబ్సిడీ అందించనున్నట్లు పేర్కొన్నారు. 40 హెచ్‌పీ వరకు ట్రాక్టర్లు, విత్తనాలు ఎరువులు వేసే యంత్రాలు, కోత నూర్పిడి పరికరాలు, పంట అనంతర యంత్రాలు, ఎండుగడ్డి భద్రపరిచే పరికరాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. రైతు సేవా కేంద్రాల ద్వారా ఈ నెల 5 నుంచి 19 వరకు ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరిస్తారు. లబ్ధిదారుల ఎంపికను జిల్లా సంయుక్త కలెక్టర్ ఆధ్వర్యంలో లాటరీ విధానంలో నిర్వహించనున్నారు. ఎంపికైన రైతులు ప్రొసీడింగ్స్ అందుకున్న 15 రోజుల్లో తమ వాటా మొత్తాన్ని చెల్లించాల్సి ఉంటుంది. ఇప్పటికే 2024,25లో రాయితీ పొందిన రైతులు అనర్హులని, కుటుంబంలో ఒక్కరికి మాత్రమే అవకాశం ఉంటుందని తెలిపారు. యాడికి మండలానికి 66రకాల వ్యవసాయ పరికరాల కోసం రూ. 22.82 లక్షల రాయితీ కేటాయించినట్లు వెల్లడించారు.

## జిల్లా టిడిపి కార్యాలయం భూమి పూజపై వైసీపీ తప్పుడు ప్రచారం మానుకోవాలి - నిజాలు తెలుసుకొని మాట్లాడితే మంచిది : గుడిసె ఆది కృష్ణమ్మ




ఆదోని, మే 8 (అనంత ప్రభ)

గుడిసె ఆది కృష్ణమ్మ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ శాశ్వత కార్యాలయ నిర్మాణానికి సంబంధించిన భూమి పూజ, శంకుస్థాపన కార్యక్రమం పార్లమెంట్ పరిధిలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ముఖ్య నాయకులు, కార్యకర్తల సమక్షంలో ఘనంగా నిర్వహించామని తెలిపారు. అయితే అదే కార్యక్రమంపై వైసీపీ జిల్లా అధ్యక్షుడు ఎస్వీ మోహన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు పూర్తిగా అసత్య ప్రచారానికి నిదర్శనమని విమర్శించారు. తెలుగుదేశం పార్టీపై విమర్శలు చేయడం వైసీపీ నాయకులకు కొత్త కాదని, అబద్ధాలను పదేపదే ప్రచారం చేసి ప్రజలను తప్పుదారి పట్టించడం వారి రాజకీయ సంస్కృతిగా మారిందన్నారు. ముఖ్యంగా "రెండు ఎకరాల స్థలంలో టిడిపి కార్యాలయం నిర్మాణం కోసం భూమి పూజ చేశారు" అని చెప్పడం పూర్తిగా అవాస్తవమని స్పష్టం చేశారు. అది రెండు ఎకరాల స్థలం కాదని, ఒకటిన్నర ఎకరాల స్థలం మాత్రమేనని తెలిపారు. ఆర్ అండ్ బి క్వార్టర్స్ పరిధిలో ఉన్న ఈ స్థలాన్ని పార్టీ కార్యాలయం కోసం కేటాయించాలని ప్రభుత్వానికి అధికారికంగా దరఖాస్తు చేసినట్లు వెల్లడించారు. ఇది ఈరోజు తీసుకున్న నిర్ణయం కాదని, గత పది సంవత్సరాలుగా పార్టీ పెద్దలు, అప్పటి జిల్లా అధ్యక్షులు, నాయకులు నిరంతరం ప్రభుత్వాన్ని కోరుతూ వస్తున్న అంశమని వివరించారు. ప్రజలకు సేవ చేసే రాజకీయ పార్టీకి శాశ్వత కార్యాలయం అవసరమనే ఉద్దేశంతోనే ఈ ప్రయత్నం కొనసాగుతోందని తెలిపారు. ప్రజల సమస్యలపై మాట్లాడాల్సిన వైసీపీ నాయకులు వాస్తవాలు తెలుసుకోకుండా విమర్శలు చేయడం దురదృష్టకరమన్నారు. అభివృద్ధి కార్యక్రమాలు, పార్టీ బలోపేతం చూసి ఓర్వలేకనే ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని ప్రజలు గమనిస్తున్నారన్నారు. "వందేళ్లు దాటిన చెట్లను తొలగించి పర్యావరణానికి ఇబ్బంది కలిగిస్తున్నారు" అని ఎస్వీ మోహన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు కూడా పూర్తిగా అవాస్తవమని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, అభివృద్ధి మరియు ప్రకృతి మధ్య సమతౌల్యం పాటిస్తూ ముందుకు సాగుతోందన్నారు. ప్రజలకు ఉపయోగపడే శాశ్వత పార్టీ కార్యాలయం నిర్మాణాన్ని రాజకీయ విమర్శల కోసం వక్రీకరించడం మానుకోవాలని సూచించారు. ఎవరు అభివృద్ధి కోసం పనిచేస్తున్నారు, ఎవరు కేవలం అసత్య ప్రచారాలతో కాలం గడుపుతున్నారో ప్రజలకు బాగా తెలుసన్నారు.

## చికెన్,మటన్ షాపుల్లో పరిశుభ్రత తప్పనిసరి



యాడికి, మే 7 (అనంత ప్రభ)

యాడికి గ్రామపంచాయతీ పరిధిలో చికెన్, మటన్ షాపులు నిర్వహిస్తున్న యజమానులతో గ్రామపంచాయతీ అభివృద్ధి అధికారి సాయి అరుణ్‌కుమార్ గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షాపుల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రతి షాపులో తడి చెత్త, పొడి చెత్త కోసం ప్రత్యేక బుట్టలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. తాడిపత్రిలో అమలులో ఉన్న చికెన్ ధరలను అనుసరించి ప్రతి షాపులో రేటు బోర్డులు ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. ప్లాస్టిక్ కవర్ల వినియోగాన్ని పూర్తిగా నిషేధించాలని, చికెన్ షాపుల వ్యర్థాలను రోడ్లపై వేయకుండా సరైన విధంగా నిర్వహించాలని సూచించారు. అదేవిధంగా షాపు యజమానులందరూ తప్పనిసరిగా గ్రామ పంచాయతీ లైసెన్స్ పొందాలని తెలిపారు. నిబంధనలు పాటించని వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు




## రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి మడకశిర నియోజకవర్గం సమన్వయకర్త ఎస్ఎల్ ఈరలక్కప్ప



మడకశిర, మే 8 (అనంత ప్రభ)

08/05/2026 రేపు ఉదయం 10:00గంటలకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారి ఆదేశాల మే రకు జిల్లా అధ్యక్షురాలు కేవీ ఉ షశ్రీ చరణ్ గారి ఆదేశాల మేరకు మడకశిర నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎస్ఎల్ ఈరలక్కప్ప ఆధ్వర్యంలో

రైతులు పడుతున్న ఇబ్బందులను ఎదుర్కోవడానికి మద్దతుగా వైయస్సార్ సర్కిల్ నుంచి ఆర్డిఓ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించబడును కావున రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు నియోజకవర్గ నాయకులు మండల నాయకులు మండల కన్వీనర్లు పంచాయతీ అధ్యక్షులు ఎంపీటీసీలు జడ్పీటీసీలు ఎంపీపీలు మాజీ మున్సిపల్ చైర్మన్లు మున్సిపల్ కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరూ నియోజకవర్గంలో నుంచి పెద్ద ఎత్తున తరలిరావాలని కోరుకుంటున్నాం

## ఐస్‌క్రీమ్ అమ్ముకునే నీకు ఇంత ఆస్తి ఎలా వచ్చింది..? ఉమ్మి సలీంపై పరిగెల నారాయణ ఫైర్...



ఆదోని, మే 8 (అనంత ప్రభ)

ఆదోనిలోని వైఎస్సార్సీపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వైఎస్సార్సీపీ పట్టణ ప్రచార అధ్యక్షులు పరిగెల నారాయణ మాట్లాడుతూ.. "ఆదోనిలో ఐస్‌క్రీమ్ అమ్ముకునే స్థాయి నుంచి కోట్ల ఆస్తులు ఎలా సంపాదించావో ప్రజలకు చెప్పాలి" అంటూ ఉమ్మి సలీంపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి చేసిన అభివృద్ధి పనులను మరిచి ఆయనపై విమర్శలు చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు. ఉమ్మి సలీం నివసిస్తున్న అపార్ట్‌మెంట్‌కు తాగునీటి సౌకర్యం కల్పించిందీ మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డేనని, అలాంటి నాయకుడిని విమర్శించే అర్హత సలీంకు లేదన్నారు. ప్రజలకు సేవ చేసిన నాయకులపై అనవసర ఆరోపణలు చేసి రాజకీయ లబ్ధి పొందాలని చూడటం తగదని హెచ్చరించారు. ప్రజా సమస్యలపై మాట్లాడకుండా వ్యక్తిగత విమర్శలు చేయడం ద్వారా ఉమ్మి సలీం తన స్థాయిని తానే దిగజార్చుకుంటున్నాడని విమర్శించారు. ఆదోని ప్రజలు నిజాలు తెలుసుకుని సరైన సమయంలో తగిన సమాధానం ఇస్తారని పరిగెల నారాయణ అన్నారు

## సుదర్శన్ వెడ్స్ సౌమ్య రిసెప్షన్ కి హాజరైన ఎస్ ఎల్ ఈరలక్కప్ప



మడకశిర, మే 8 (అనంత ప్రభ)

ఈరోజు గుడిబండ మండలం టీటీడీ కళ్యాణ మండపం లో జరిగిన వైఎస్ఆర్సిపి నాయకులు అంజప్ప కుమారుడు సుదర్శన్ వెడ్స్ సౌమ్య రిసెప్షన్ కి హాజరై వధూవరులను ఆశీర్వదించిన మడకశిర నియోజకవర్గం ఇంచార్జ్ ఎస్ ఎల్ ఈరలక్కప్ప, మాజీ ఎమ్మెల్యేవై టి ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ గోవర్ధన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శిశివకుమార్ గారు,మాజీ సర్పంచ్ కరుణాకర్ గౌడ్ వారితో పాటు పట్టణ కార్యదర్శి రఘునందన్, సోషల్ మీడియా కన్వీనర్ నగేష్, విద్యార్థి విభాగ అధ్యక్షులు వసీంబేగ్ మరియు వైఎస్ఆర్సిపి నాయకులు రాజేంద్ర, భోజి,వసంత, ఈశ్వర్, హరి,ప్రకాష్, మొదలకు వైఎస్ఆర్సిపి నాయకులు హాజరైనారు.

## యాడికి ఎస్సైగా గోపాల్ బాధ్యతల స్వీకరణ

యాడికి, మే 7 (అనంత ప్రభ)

యాడికి పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా గోపాల్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన అనంతపురం విఆర్ నుంచి యాడికికి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది ఆయనకు స్వాగతం పలికారు. ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించేందుకు కృషి చేస్తానని ఎస్సై గోపాల్ తెలిపారు.

## సుంకులమ్మ ఆలయ వార్షికోత్సవం

యాడికి, మే 8 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని సంత మార్కెట్‌లో వెలసిన సుంకులమ్మ ఆలయ వార్షికోత్సవాన్ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులు ఘనంగా నిర్వహించారు. వేకువ జామున్నే అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్నారు. ప్రత్యేక పూజాది కార్యక్రమాల అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. సాయంత్రం అమ్మవారికి గ్రామోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు